ఘనంగా గణిత దినోత్సవం

భైంసాటౌన్ : రామానుజన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

సోన్ : ప్రశంసాపత్రాలను అందుకుంటున్న విద్యార్థిని

నిర్మల్ టౌన్/నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్ 22 : జిల్లా కేంద్రంలోని సోఫీనగర్ గురుకుల పాఠశాలతో పాటు పలు పాఠశాలల్లో గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ నరేశ్, మోహన్ పాల్గొన్నారు. నిర్మల్‌లోని విజయ ఉన్నత పాఠశాలలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా శ్రీనివాస్ రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాల కరస్పాండెంట్ మంచిర్యాల నాగభూషణం, ప్రిన్సిపాల్ సామ మోహన్‌రెడ్డి, సిరం విజయలక్ష్మి పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్ : రామానుజన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

భైంసాలో..

భైంసా, డిసెంబర్ 22 : భైంసాలోని సరస్వతీ శిశు మందిర్ గుజిరిగల్లి పాఠశాల, చైతన్య, వాసవి, వేదం, సర్వేశ్వర, గౌతమి, వికాస్, నారాయణ, అల్ఫోర్స్ పాఠశాలల్లో శ్రీనివాస రామానుజన్ జయంతి, గణిత దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణిత నమూనాలు, ప్రదర్శనలు చేశారు. గుజిరిగల్లి శిశు మందిర్ పాఠశాల హెచ్ఎం గంగాధర్, శ్రీనివాస్ రెడ్డి, రాందాస్, రవి, కునాల్, ప్రదీప్, తదితరులు ఉన్నారు.

భైంసా మండలంలో..

భైంసాటౌన్, డిసెంబర్ 22 : మండలంలోని మీర్జాపూర్, చింతల్‌బోరి ప్రభుత్వ పాఠశాలల్లో రామా నుజం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గణితంపై పలు పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు కడారి దశరథ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సోన్‌లో..

సోన్, డిసెంబర్ 22 : సోన్ మండలంలోని ఆయా పాఠశాలలో శుక్రవారం గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. జాఫ్రాపూర్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు 'గణిత క్విజ్'ను నిర్వహించారు. విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులను ప్రదానం చేశారు. హెచ్‌శ్రీం తొడిశెట్టి పరమేశ్వర్, ఉపాధ్యాయులు నగేశ్‌కుమార్, ముత్తన్న, అనిత, విజయ మాల, ఆసిఫ్‌అలీ, విజయలక్ష్మి, తదితరులున్నారు. నిర్మల్‌లోని సోఫీనగర్‌లోని టీఎస్ఆర్‌జేసీ పాఠశాల, కళాశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతిని ఉపాధ్యాయులు, విద్యార్థులు నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హెచ్ఎం గంగశంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముథోల్‌లో..

ముథోల్, డిసెంబర్, 22 : ముథోల్‌లోని అక్షర, రబీంద్ర పాఠశాలల్లో శుక్రవారం గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్షర పాఠశాల డైరెక్టర్ సుభాష్, రబీంద్ర పాఠశాల ప్రిన్సిపాల్ సాయినాథ్, కరస్పాండెంట్ రాజేందర్ ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

జామ్ బాలికల గురుకులంలో..

సారంగాపూర్, డిసెంబర్ 22 : జామ్ బాలికల గురుకుల విద్యాలయంలో గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమాకల్యాణి మాట్లాడుతూ విద్యార్థులు గణితంపై దృష్టి ప్రత్యేక సారించాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ ఫాతీమా, జూనియర్ వీపీ సుప్రియ, సూపరింటెండెంట్ రమాదేవి పాల్గొన్నారు.

దస్తురాబాద్‌లో..

దస్తురాబాద్, డిసెంబర్ 22 : ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో రామానుజన్ జయంతిని ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూల వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు వ్యాస రచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఆయా చోట్ల కాంప్లెక్స్ హెచ్ఎం టీ గంగాధర్ హెచ్ఎంలు బ్రహ్మచారి, మల్లయ్య, ఎస్వో తిరుమల, ఉపాధ్యాయులు వెంకట్రాజం, మల్లేశ్, సీఆర్పీలు తిరుపతి, లింగన్న, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్, డిసెంబర్ 22 : గణిత దినోత్సవాన్ని మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర, కృష్ణవేణి టాలెంట్ పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అంకెల ఆకారంలో కుర్చోని దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ విశ్వేశ్వర్, డైరెక్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విదార్థులు పాల్గొన్నారు.

కుభీర్‌లో..

కుభీర్, డిసెంబర్ 22 : కుభీర్‌లోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు ప్లస్, మైనస్, ఇంటు, డివైడేడ్‌బై ఆకారాన్ని ప్రదర్శన నిర్వహించారు. కేజీబీవీ ఎస్వో వాణి, తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జీ)లో..

నర్సాపూర్(జీ), డిసెంబర్ 22 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిచారు. హెచ్ఎం కిషన్ రావ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అశీష్ సంగ్వాన్

నిర్మల్ టౌన్, డిసెంబర్ 22: జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని నిర్మల్ కలెక్టర్ అశీష్ సంగ్వాన్ అన్నారు. కలెక్టరేట్‌లో ఎస్పీ ప్రవీణ్‌కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పైజాన్ అహ్మద్‌తో కలిసి జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. జిల్లాలో గంజాయి, గుట్కా, మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. యువత, విద్యార్థులు వాటి బారిన పడకుండా చూడాలని సూచించారు. జిల్లాలో గంజాయి, గుట్కా రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఎస్పీ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. పోలీసు, రెవెన్యూ, ఫారెస్ట్, ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ క్రాంతిలాల్ పటేల్, డీఎస్పీ గంగారెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమగ్ర ఓటర్ల జాబితాకు సహకరించండి..

సమగ్ర ఓటర్ల జాబితాకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని జిల్లా కలెక్టర్ అశీష్ సంగ్వాన్ కోరారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పార్లమెంట్ ఎన్నికల ఓటర్ల జాబితాపై శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు రవికుమార్, ఫయాజ్, రమేశ్, సిర్గ రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల నిరసన

లోకేశ్వరం, డిసెంబర్ 22 : భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్‌ను అనుకరిస్తూ రాహుల్ గాంధీ వీడియో తీసి అవమాన పర్చిన విధానాన్ని నిరసిస్తూ శుక్రవారం స్థానిక తహసీల్ కార్యాలయం వద్ద బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టారు. అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నల్ల రమేశ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ చిన్నారావు, మాజీ సర్పంచ్ శ్రీధర్, మాజీ ఎంపీటీసీ సాయన్న, స్థానిక ఎంపీటీసీ జయ సాగర్ రావు, గడ్‌చాంద ఎంపీటీసీ జీవన్, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, గోపి, ఆకారపు ముకేశ్, రాజశేఖర్, విలాస్, లక్ష్మణ్ రావు, సాయి తేజ గౌడ్, దూసముడి సాయికిరణ్, మంద గణేశ్, ముచ్చిళ్ల సాయి కుమార్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

నిండు సభలోనే క్షమాపణ చెప్పాలి

నిరసన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

భైంసా, డిసెంబర్ 22 : సస్పెండ్ చేసిన నిండు సభలోనే క్షమాపణ చెప్పాలని పలువురు కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం నిర్మల్‌లోని బస్టాండ్ ఎదుట కాంగ్రెస్ నాయకులు నిరసన చేప ట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ 140 విపక్ష ఎంపీలపై సస్పెండ్ వేటు వేయ డం విపక్షాల గొంతు నొక్కడమేనని పేర్కొ న్నారు. ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ముథోల్ నియోజకవర్గ బాధ్యులు సిందే ఆనంద్ రావు పటేల్, నాయకులు శంకర్ చంద్రే, బెజ్జంకి ముత్యం రెడ్డి, అమద్ షేక్, పట్టణ అధ్యక్షులు నడిమి శెట్టి భూమన్న, ఎంఏ లతీఫ్, గంగా రెడ్డి, జావీద్ ఖాన్, భూమన్న, సాయినాథ్, రాంచందర్ రెడ్డి, షాహిద్, అబ్దుల్ బారీ, మోహిస్, జావీద్ ఖాన్, విలాస్ పటేల్, గంగాధర్ పటేల్, సుమేఖ్ ఉన్నారు.

ఎంపీలపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

నిర్మల్ టౌన్, డిసెంబర్ 22 : కాంగ్రెస్ ఎంపీలపై పార్లమెంట్‌లో సస్పెన్షన్ ఎత్తివేయాలని కోరుతూ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్మల్ ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సమస్యలపై మాట్లాడిన ఎంపీలను బహిష్కరించడం దారుణమని పేర్కొన్నారు. నాయకులు మల్లారెడ్డి, పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, గాజుల రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఖాతాదారుడు బీమా చేసుకోవాలి

■ టీజీబీ ఆర్ఎం రామారావు

తానూర్, డిసెంబర్ 22 : ప్రతి టీజీబీ ఖాతాదారుడు బీమా చేసుకొని కుటుంబానికి భద్రత కల్పించుకోవాలని టీజీబీ రీజనల్ మేనేజర్ రామారావు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీమా ప్రయోజనాలు, రుణాల సద్వినియోగం తదితర అంశాలపై టీజీబీ ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంకు రూ 100 కోట్ల రుణాలు, పొదుపు లక్ష్యం చేరిన సందర్భంగా బ్యాంకు మేనేజర్ పీ సుధీర్‌కుమార్‌ను అభినందించారు. మండల కేంద్రానికి చెందిన జింకల్‌కర్ గంగాధర్ మూడు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతడు ఎస్‌బీఐలో జనరల్ ఇన్సూరెన్స్ పాలసీ చేయగా ఆయనకు రూ.20 లక్షల బీమా డబ్బులు వచ్చాయి. మృతుడి భార్య జింకల్‌కర్ సాగరబాయికి అందజేశారు. గ్రామ సర్పంచ్ తాడేవార్ విఠల్, ఉప సర్పంచ్ నయీం, అజయ్‌కుమార్, మేనేజర్ సుధీర్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ కార్తిక్, అకౌంటెంట్ రాకేశ్, క్యాషియర్ నాగరాజన్, శ్రీనివాసులు, బ్యాంకు సిబ్బంది లక్ష్మణ్, రాజు, శ్రీకాంత్, నారాయణ్, బ్యాంకు సీఎస్పీలు ముత్యం, నర్సింగ్, పోశెట్టి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు బీమా చెక్కును అందిస్తున్న ఆర్ఎం రామారావు

విద్యార్థులు బాగా చదువుకోవాలి

■ డిప్యూటీ సీఈవో శంకర్

సోన్, డిసెంబర్ 22 : విద్యార్థులు బాగా చదువుకోవాలని డిప్యూటీ సీఈవో శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం సోన్ మండలం జాఫ్రాపూర్ గ్రామంలో పాఠశాలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి జవాబులను రాబట్టారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సూచించారు. అనంతరం నర్సరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఈవో శంకర్

ఉపాధి హామీ గ్రామసభలు

సారంగాపూర్, డిసెంబర్ 22 : గోపాల్‌పేట్, చించోలి(బీ), పోన్‌కూర్ గ్రామాల్లో శుక్రవారం ఉపాధి హామీ పథకం గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఉపాధి హామీ కింద చేపట్టనున్న వివిధ పనులను ఎంపిక చేశారు. కూలీలు గ్రామాల్లో ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీడీవో సరోజ, ఏపీవో లక్ష్మారెడ్డి, ఈసీ సాగర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కూలీలు పాల్గొన్నారు.

పాఠశాలలో యాపిల్ డే

కుభీర్, డిసెంబర్ 22 : మండలకేంద్రంలోని చాణక్య పాఠశాలలో శుక్ర వారం ఆపిల్‌డేను జరుపుకున్నారు. ఉపాధ్యాయులు చిన్నారులకు ఆపిల్ పండ్ల గురించి అవగాహన కల్పించారు. ఆపిల్ పండ్లతో చిన్నారులు ఆకర్షణగా నిలిచారు.

26న సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

నిర్మల్ టౌన్, డిసెంబర్ 22 : ఈ నెల 26న సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి విలాస్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ కార్యాలయంలో 98వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

PUBLIC NOTICE

All the general public here by informed that **Smt. Kadam Renuka Patel W/o Sudarshan Patel, Occ: housewife, R/o H.no. 4-3-216/2a/47, Narsimha Nagar Bhainsa, Dist. Nirmal** intended to deposit his title deeds of the over the property of the open plot no.5 in Sy.no. 218/1/1, admeasuring 2801.25 Sq. feet = 311.25 Sq. yards = 260.21 Sq. meters situated at Near Shivaji Chowk - Bhainsa, under limits of municipality Bhainsa, Dist. Nirmal, Telangana State which is bounded by East: 40' wide road, West: Mahadev Sitharam Industries (land of Dhananiwala), North: plot no 4 and South: 33' wide road. At present **Smt. Kadam Renuka Patel W/o Sudarshan Patel** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s Shriram Finance Ltd., Branch: Nirmal for the purpose of Small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within 5 days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered.

Hence this notice.

Sd/- J.KRISHNA MOHAN RAO,ADVOCATE
H. No 1-3-458, Road No 2. Shastri nagar
Dist Nirmal , Cell: No 99592 98938

ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు

భైంసా : ముస్తాబైన వేంకటేశ్వర స్వామి ఆలయం

భైంసా, డిసెంబర్ 22 : ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్తర ద్వారం దర్శనం కోసం వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 23వ తేవాన శనివారం ముక్కోటి ఏకాదశి, 30వ తేవాన ఉత్సవ మూర్తుల తిరుమంజనం, సహస్ర దీపాలంకరణ, 31న నమ్మల్ వార్ తిరుమంజనం, 12 నాడు కూడారై మహోత్సవం, 14న శ్రీ గోదారంగనాథ స్వామి కల్యాణం నిర్వహించనున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగ కుండా ప్రత్యేక ఏర్పాటు చేశారు. శనివారం తెల్లవారుజామున నుంచి ఉత్తర ద్వారా దర్శనం ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్, డిసెంబర్ 22 : ఖానాపూర్‌లోని లక్ష్మీ వేంకటేశ్వరాలయంలో వైకుంఠ ఏకదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకుడు చక్రపాణి నరసింహమూర్తి శుక్రవారం తెలిపారు. శ్రీవిష్ణు సహస్రనామం, భగవద్గీత పారాయణం ఉంటుందని పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని సూచించారు.

ఘనంగా సాయినామ పారాయణం

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబర్ 22 : పట్టణ శివారులోని గండి రామన్న క్షేత్రంలో సాయి నామ పారాయణోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయి భక్తుడు లక్ష్మణ్ సాయిబాబా వేషధారణతో కనువిందు చేశారు. ఈ నెల 19 న ప్రారంభమైన మహా సాయి పారాయణ కార్యక్రమం దత్త జయంతి ఉత్సవాలు ఈ నెల 25 వరకు జరగనున్నాయి. ఆలయ ట్రస్టీ చైర్మన్ లక్కాడి జగన్మోహన్‌రెడ్డి, పూదరి నరహరి, ఉప్పల నందు, శ్రీను, ప్రకాశ్‌గౌడ్, కోల శంకర్, హరి, లింగారెడ్డి, నారాయణ రెడ్డి, రేఖ తదితరులు పాల్గొన్నారు.

సక్రమంగా విధులు నిర్వర్తించాలి

ఖానాపూర్ రూరల్, డిసెంబర్ 22 : అంగన్‌వాడీ టీచర్లు సక్రమంగా విధులు నిర్వర్తించి చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించాలని ప్రత్యేక అధికారి మల్లిఖార్జున్ పేర్కొన్నారు. ఖానాపూర్ మండలంలోని ఎక్బాల్‌పూర్ గ్రామంలో శుక్రవారం ఎంపీవో చంద్రశేఖర్, సూపర్‌వైజర్ శ్రీలతతో కలిసి అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. రికార్డులను పరిశీలించారు.

వ్యవసాయ క్షేత్ర పర్యటన

సోన్, డిసెంబర్ 22 : సోన్ మండలం జాఫ్రాపూర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు గురువారం వ్యవసాయ క్షేత్ర పర్యటన చేశారు. రైతులు పండిస్తున్న మిరప, పసుపు, కంది, పెసర, కొత్తిమిర, ఉల్లి, ఎల్లి, అరటి సాగుపై విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం టీ పరమేశ్వర్, ఉపాధ్యాయులు నగేశ్‌కుమార్, ముత్తన్న, అనిత, విజయమాల, సైఫ్ అలీ, విజయలక్ష్మి, తదితరులున్నారు.

గ్రామాల సందర్శన

భైంసాటౌన్, డిసెంబర్ 22 : మండలం లోని లింగా గ్రామపంచాయతీని డీఎల్పీవో శివకృష్ణ, ఎంపీవో మోజమ్ హుస్సేన్ వేర్వేరు గా సందర్శించారు. ఈ సందర్భంగా వారు నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్లు, గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి తగిన సూచనలు ఇచ్చారు. సర్పంచ్ దుప్పె గణేశ్, కార్యదర్శి శ్రీలత ఉన్నారు.

భైంసాటౌన్ : రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీవో మోజమ్ హుస్సేన్

మొక్కల పెంపకంపై దృష్టి సారించాలి

ముథోల్, డిసెంబర్ 22 : మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రత్యేక అధికారి సుదర్శన్ రాథోడ్ అధికారులకు సూచించారు. చించాల గ్రామంలో గల నర్సరీతో పాటు పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలో ఉన్న మొక్కలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో బియ్యాన్ని పరిశీలించారు. నాణ్యమైన భోజనాన్ని అందించాల న్నారు. ఎంపీడీవో సురేశ్ బాబు, కార్యదర్శులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

సారంగాపూర్, నవంబర్ 22 : మండలంలోని బోరిగాం గ్రామంలో గల క్రీడామైనాలు, పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, అంగన్‌వాడీ సెంటర్లు, వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్పెషల్ ఆఫీసర్ గంగాధరయ్య పర్శిలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిధాన్యాన్ని వెంటనే రైస్‌మిల్లర్లకు తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు రైతుల అకౌంట్‌లలో జమచేయాలన్నారు. నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా చూడాలని సూచించారు. ఎంపీడీవో సరోజ, పంచాయతీ కార్యదర్శి స్రవంతి, టీఏ రోజా, ఎఫ్ఏ సాయేందర్, తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్ : నర్సరీని పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్ గంగాధరయ్య

నర్సరీ పనుల్లో నిర్లక్ష్యం చూపవద్దు

దస్తురాబాద్, డిసెంబర్ 22 : నర్సరీ పనుల్లో నిర్లక్ష్యం చూపవద్దని ఎంపీవో అనిల్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని దేవుని గూడెంలో శుక్రవారం నర్సరీని ఆయన పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీల పనులను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

నర్సాపూర్(జీ), డిసెంబర్ 22 : అధికారులు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీపీ కొండ్ర రేఖ పేర్కొన్నారు. ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు తమ నివేధికలను చదివి వినిపించారు. సర్పంచ్‌లు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఇటీవల కురిసిన వర్షాలకు గొల్లమాడలో చెరువు కట్ట కింది పంట పొలాల్లో ఇసుక మేటలు వేశాయని రైతులకు నష్టపరిహారం అందించాలని ఇరిగేషన్ ఏఈ గంగాధర్‌కు తెలిపారు. జడ్పీటీసీ చిన్న రామయ్య, వైస్ ఎంపీపీ మ్యాదరి లక్ష్మి సుధాకర్, తహసీల్దార్ సోమ శ్రీనివాస్, ఎంపీవో శ్రీనివాస్ గౌడ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజనీ, వ్యవసాయ అధికారి సాయికిరణ్, ఏపీవో సుగుణ, ఎంఈవో కస్తూరి శంకర్, ఎంపీటీసీ మల్లేశ్, కోఆప్షన్ మెంబర్ ఫసి, సర్పంచ్‌లు అశ్విని, సురేశ్, నస్రిన్ బేగం, దేవోళ్ల పుష్పల పోశెట్టి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ కొండ్ర రేఖ

కుక్కల దాడిలో జింకకు గాయాలు

తానూర్, డిసెంబర్ 22 : మండల కేంద్రంలోని శివారులో శుక్రవారం కుక్కలు జింకపై దాడి చేసే క్రమంలో గ్రామానికి చెందిన రైతు గమనించి కుక్కలను తరిమికొట్టారు. గాయపడ్డ జింకను పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఏఎస్ఐ నర్సింగ్‌బాణు అటవీ అధికా రులకు సమాచారం అందిం చారు. బీట్ ఆఫీసర్ మహేశ్వర్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి కుక్కల దాడిలో గాయపడ్డ జింకను తీసుకెళ్లారు. ఏఎస్ఐ శ్యాముల్, హెడ్ కానిస్టేబుల్ శివరాం తదితరులు పాల్గొన్నారు.

బీట్ ఆధికారికి జింకను అప్పగిస్తున్న పోలీసులు

అన్నదాన సత్రానికి రూ. 51 వేల విరాళం

కుభీర్, డిసెంబర్ 22 : బాసరలో నిర్మించనున్న మున్నూరుకాపు వసతి గృహం, నిత్యాన్నదాన సత్రం నిర్మాణానికి గానూ కుభీర్ మండలం చొండి గ్రామ మున్నూరుకాపు సంఘం రూ.51 వేల నగదు విరాళం శుక్రవారం తాలుకా సంఘం అధ్యక్షుడు రోళ్ల రమేశ్‌కు అందజేశారు. గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ముథోల్ సాయిలు, మధుసూదన్, మాజీ సర్పంచ్ దర్పల్లి సంతోష్, మాజీ సహకార సంఘం అధ్యక్షుడు డీ రాందాస్, వెంకటేశ్, శ్రీనివాస్, రాజేశ్వర్, లింగం, మాధవరెడ్డి, దత్తురాం, చిమ్మన్ పోశెట్టి, ధర్మరాజ్, సిద్దంవార్ వివేకానంద, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు శుద్ధ జల యంత్రం

భైంసాటౌన్, డిసెంబర్ 22 : మండలంలోని వాలేగాం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ ఉదయ్ రెడ్డి రూ. 25 వేల విలువైన శుద్ధజల యంత్రాన్ని విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులు లక్ష్మి, దేవారెడ్డితో కలిసి శుద్ధజల యంత్రాన్ని అందజేశారు. ప్రధానోపాధ్యాయులు సంజయ్, తదితరుల ఉన్నారు.

గుండెపోటు నుంచి కాపాడుకోండి

కుంటాల, డిసెంబర్ 22 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శుక్రవారం గురుకృపా వొకేషనల్ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు సీపీఆర్‌పై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇన్‌చార్జి హెచ్ఎం రతన్ కుమార్ ఉపాధ్యాయులు భోజన్న, గణేశ్ ధర్మాజీ, శ్రీనివాస్, గంగాధర్, సాహెబ్ రావు, మారుతి, నర్సయ్య, గురుకృపా వొకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్ పాల్గొన్నారు.

కార్మికులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

భైంసా, డిసెంబర్ 22 : భవన నిర్మాణ కార్మికులు, ఎలక్ట్రీషియన్ కార్మికులు న్యాక్ ద్వారా ఇచ్చిన శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని న్యాక్ శిక్షకుడు రమేశ్ పేర్కొన్నారు. శుక్రవారం భైంసాలోని కార్మిక శాఖ కార్యాల యంలో భవన నిర్మాణ కార్మికులకు, ఎలక్ట్రీషియన్ కార్మికులకు న్యాక్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. భవన నిర్మాణ కార్మికులు ఈ శిక్షణను వినియోగించుకోవాలన్నారు. టీషర్ట్, బ్యాగులు అందించారు.

రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా రామచంద్రం

భైంసా, డిసెంబర్ 22 : భైంసా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకులుగా పనిచేస్తున్న దొడ్డి రామచంద